# మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసు

- వైరా ఏసిపి సాదుల సారంగపాణి



**బోనకల్, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** మైనర్లకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని వైరా ఏసిపి సాదుల సారంగపాణి అన్నారు. శనివారం బోనకల్ మండల కేంద్రంలో స్థానిక ఖమ్మం బస్టాండ్ సెంటర్ నందు వైరా ఏసిపి సాదుల సారంగపాణి ఆధ్వర్యంలో మధిర సీఐ దొంగరి మధు, బోనకల్ ఎస్సై మాచినేని రవి వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా ఏసిపి సారంగపాణి మాట్లాడుతూ... వాహనదారుడు రోడ్లపై ప్రయాణించేటప్పుడు చాలా జాగ్రత్తలు

మిగతా 2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## ఖమ్మం

ఆదివారం | 9 | ఆగస్టు | 2026 | పేజీలు : 5

## శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్‌లో
# ఘనంగా తెలంగాణ బోనాల వేడుకలు





**ఎర్రుపాలెం: ప్రజాజ్యోతి** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను మండల పరిధిలోని మేనవోలు శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు అమ్మవారి వివిధ వేషధారణలు, పోతురాజుల వేషాలు ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. బోనాల జాతరను ప్రతిబింబించే విధంగా విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు, సంప్రదాయ నృత్యాలు, జానపద కళారూపాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా

మిగతా 2 లో...

# ఆధునిక సమాజంలో తీవ్రరూపం దాల్చుతున్న ఫోన్ వ్యసనం



- చిన్నారుల నుండి వృద్ధుల వరకు డిజిటల్ బానిసత్వం
- తక్షణమే ప్రభుత్వాలు, సమాజం స్పందించాలని ప్రముఖుల పిలుపు

2 లో..

ఆధునిక మానవ జీవితంలో సాంకేతికత భాగమైంది అనడంలో సందేహం లేదు.అయితే అదే సాంకేతికత,ముఖ్యంగా 'స్మార్ట్‌ఫోన్' మానవ సంబంధాలను, ఆరోగ్యాన్ని,యువత భవిష్యత్తును చిన్నాభిన్నం చేస్తోందనే ఆందోళన రోజురోజుకూ పెరిగిపోతోంది. చిన్న పిల్లల నుండి ముసలి వారి వరకు ప్రతి ఒక్కరి చేతుల్లో సెల్‌ఫోన్ నిత్యకృత్యంగా మారిపోయింది. ఈ క్రమంలో చిన్నారుల వికాసం దెబ్బతినడమే కాకుండా, యువత తప్పుదోవ పడుతుండటంపై సమాజంలోని మేధావులు, విద్యారంగ నిపుణులు మరియు మానసిక వైద్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



ప్రజా జ్యోతి పత్రిక ఖమ్మం జిల్లా బ్యూరో
అంతోటి శ్రీనివాస్

# పారిశుద్ధ్యం మరచిన పంచాయతీ

- సొంత ఖర్చులతో పారిశుద్ధ పనులు చేయించుకుంటున్న గ్రామస్తులు



**చింతకాని ఆగస్టు 08 ప్రజాజ్యోతి :** చిన్న మండవ గ్రామంలో పాశుద్యం పనులు పక్కదారి పట్టాయి గ్రామ సభల్లో మరియు పలుమార్లు నేరుగా కలిసి తమ ఇంటి ముందు ఉన్నటువంటి డ్రైనేజ్ వ్యవస్థ మెరుగు పరచండి అని ఎన్నిసార్లు విన్నవించుకున్న పెడచెవి పెట్టి చూస్తున్న పంచాయతీ పాలకవర్గం అనే గ్రామస్తులు వాపోతున్నారు.చిన్నమండవ టు పోలంపల్లి వెళ్లే దారిలో పర్చగాని కృష్ణ ఇంటి వద్ద మురికి నీరు వర్షాకాలం మొదలైన కాలం నుంచి ఉంటున్నాయని, వాటి వల్ల దోమలు మరియు చీడ పురుగులు దాన్లోకి చేరి విష జ్వరాలు,మొదలగు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని పలుమార్లు వారు

మిగతా 2 లో...

# అల్లుడు చేతిలో అత్త హత్య

- నారాయణపురం పామాయిల్ తోటలో అస్థికలు గుర్తింపు
- మిస్టరీ మర్డర్ తో ఉలిక్కిపడిన తుంబూరు వాసులు



**సత్తుపల్లి ఆగస్టు08(ప్రజాజ్యోతి)** మండలం పరిధిలోని తుంబూరులో ఒక మహిళ మృతదేహాన్ని దారుణంగా కాల్చి వేసిన సంఘటన చోటు చేసుకుంది.తుంబూరు గ్రామానికి చెందిన గుండాల వెంకట నర్సమ్మగా పోలీసులు గుర్తించారు.ఈ నెల మూడో తేదీన సత్తుపల్లి పోలీస్ స్టేషన్లో గుండాల వెంకట నర్సమ్మ కనిపించడం లేదు అని ఆమె కుమార్తెలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు విచారణ చేపట్టారు.పోలీసుల విచారణ లో కుటుంబ సభ్యులను విచారించగా అల్లుడు తిరుపతిరావు అత్తను చంపి , మృతదేహాన్ని ద్విచక్ర వాహనం పై తరలించి శవాన్ని తుంబూరు కు పది కిలోమీటర్ల దూరంలో నారాయణపురం గ్రామ సమీపంలో ఉన్నపామాయిల్ తోటలో

మిగతా 2 లో...

## అల్లుడు చేతిలో అత్త హత్య

(మొదటి పేజీ తరువాయి...)

కాల్చి బూడిద చేసినట్లు సమాచారం.అల్లుడు తిరుపతిరావు ఒక్కడే ఈ హత్య చేశాడా?లేక మరి కొందరు ఉన్నారా?అనే కోణంలో నిందితుల కోసం పోలీస్ బృందాలు గాలింపు చేపట్టారు.మృతురాలి ఇంట్లో బంగారు నగలు ఉన్నట్లు సమాచారం.కాలి బూడిదైన మృతురాలు వెంకట నరసమ్మ (60) అస్థికలు గుర్తించిన ఫోరెన్సిక్ నిపుణులు. డిఎన్ ఎ పరీక్ష కు మృతురాలి అస్థికలు ఫోరెన్సిక్ ల్యాబ్ కి తరలించారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసు

(మొదటి పేజీ తరువాయి...)

పాటించాలని, ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్క వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, వాహనాలకు అనుమతి పత్రాలు తప్పకుండా ఉండాలని, వాహనదారులు క్షేమంగా ఇంటికి చేరడమే పోలీసు వారి లక్ష్యం అని అన్నారు. అదేవిధంగా వాహనాల తనిఖీలో చలానా పెండింగ్ లో ఉన్న సుమారు 20 ద్విచక్ర వాహనాలను పట్టుకొని బోనకల్ పోలీస్ స్టేషన్కు తరలించారు. అదేవిధంగా ప్రతి మూడు రోజులకు ఒకసారి వాహనాల తనిఖీ తప్పకుండా నిర్వహిస్తామని, కాబట్టి వాహనదారులు మైనర్ల విషయంలో గాని, హెల్మెట్ ధరించే విషయంలో గానీ తప్పక జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అదేవిధంగా వాహనాలపై నెంబర్ ప్లేట్లు లేకపోయినా, ఉన్న నెంబర్ ప్లేట్లు సక్రమంగా లేకపోయినా వాహనాన్ని పట్టుకొని తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పట్టుకున్న వాహనాలను బోనకల్ పోలీస్ స్టేషన్కు వచ్చి చలానా కట్టి విడిపించుకోని పోయేటప్పుడు నెంబర్ ప్లేట్లు సక్రమంగా లేకపోతే వెంటనే వాహనదారులతో నెంబర్ ప్లేట్లు వేయించే విధంగా చర్యలు తీసుకోవాలని బోనకల్ పోలీసు వారికి సూచించారు. అదేవిధంగా వాహనాలు తనిఖీ చేసి పట్టుకున్నప్పుడు నాయకులు గానీ ప్రజా ప్రతినిధులు గాని ఎవరు కూడా పైరవీలు చేయకుండా పోలీసు వారికి సహకరించాలని కోరారు. అనంతరం వాహనదారులకు వైరా ఏసిపి సాదుల సారంగపాణి ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ వాహనాల తనిఖీలో బోనకల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్‌లో ఘనంగా తెలంగాణ బోనాల వేడుకలు

(మొదటి పేజీ తరువాయి...)


భక్తిశ్రద్ధలతో వివిధ వేషధారణల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పాఠశాల ఆవరణలో తెలంగాణ బోనాల పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థుల ప్రదర్శనలను మేనేజ్ మెంట్, ఉపాధ్యాయులు అభినందించారు ఈ సందర్భంగా శ్రీ భాస్కర స్కూల్ కరస్పాండెంట్ శ్రీ భట్ల పెనుమర్తి సూర్యనారాయణ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, జానపద కళలను భావి తరాలకు పరిచయం చేయడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, మన సంస్కృతిపై గౌరవభావాన్ని పెంపొందించడమే పాఠశాల లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల మేనేజ్మెంట్ సభ్యులు, బి వెంకటేశ్వరరావు (బి వి ఆర్) ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్యం మరచిన- పంచాయతీ



(మొదటి పేజీ తరువాయి...)

గ్రామపంచాయతీ పాలకవర్గానికి గ్రామసభల్లోన నేరుగాను తెలియపరచగా వారు ఇంతవరకు చర్యలు తీసుకోకుండా ఉండటంపై పంచాయతీ పాలకవర్గంపై విసుకు చెందే ఉన్నారు. తమ సొంత ఖర్చులతోటి వర్షాకాలంలో నిలిచిన నీరు చెరును తలపిస్తున్న విధంగా ఉంది దాన్లో అనేక రకాల ఈగలు దోమలు విషపూరిత జీవులు చేరి ప్రమాదకరంగా ఉన్నాయని దాని చుట్టూ పెరిగిన చెత్త పిచ్చి చెట్లు , గడ్డి చెట్లు వంటి నీ జెసిబి సహాయంతో పంచాయతీ పాలకవర్గం చేయవలసిన పనులు కూడా వారే చేయించుకుంటున్నారు. అసలు జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసారం వర్షాకాలం వచ్చిన వెంటే గ్రామంలో ఎక్కడ కూడా మురికినీరు నిల్వ ఉండకుండా, చెడు దోమలు పురుగులు ఈగల వంటివి చేరకుండా చెత్త పిచ్చి మొక్కలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఉన్నా సరే వాటిని పట్టించుకోకుండా మేమేం చేసిన అడిగే వారు లేరనే ఆలోచనతో చిన్నమండవ గ్రామ పాలకవర్గం వివరిస్తున్న తీరుపై ఉన్నతాధికాదు స్పందించాలని కోరుకుంటున్నాం.



- చిన్నారుల నుండి వృద్ధుల వరకు డిజిటల్ బానిసత్వం
- తక్షణమే ప్రభుత్వాలు, సమాజం స్పందించాలని ప్రముఖుల పిలుపు

**ఆధునిక మానవ జీవితంలో సాంకేతికత భాగమైంది అనడంలో సందేహం లేదు.అయితే అదే సాంకేతికత,ముఖ్యంగా 'స్మార్ట్‌ఫోన్' మానవ సంబంధాలను, ఆరోగ్యాన్ని,యువత భవిష్యత్తును చిన్నాభిన్నం చేస్తోందనే ఆందోళన రోజురోజుకూ పెరిగిపోతోంది. చిన్న పిల్లల నుండి ముసలి వారి వరకు ప్రతి ఒక్కరి చేతుల్లో సెల్‌ఫోన్ నిత్యకృత్యంగా**

# ఆధునిక సమాజంలో తీవ్రరూపం దాల్చుతున్న ఫోన్ వ్యసనం



**మారిపోయింది. ఈ క్రమంలో చిన్నారుల వికాసం దెబ్బతినడమే కాకుండా,యువత తప్పదోవ పడుతుండటంపై సమాజంలోని మేధావులు, విద్యారంగ నిపుణులు మరియు మానసిక వైద్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.**

### ♦ చిన్నారులపై డిజిటల్ ప్రభావం:

మూడు సంవత్సరాల చిన్నారికి అన్నం తినిపించాలన్నా,ఏడుపు ఆపాలన్నా తల్లిదండ్రులు చేతికి సెల్‌ఫోన్ ఇస్తున్నారు.ఆటపాటలతో గడపాల్సిన చిన్నతనం కేవలం యూట్యూబ్,ఆన్‌లైన్ గేమింగ్‌లకే



పరిమితమైపోతోంది.ఫోన్ స్క్రీన్ చూడకుండా పిల్లలు నిద్రపోలేని స్థితికి చేరుకుంటున్నారు.దీనివల్ల పిల్లల్లో మాటలు ఆలస్యంగా రావడం, ఏకాగ్రత తగ్గడం, సామాజిక స్పృహ కొరవడటం వంటి మానసిక సమస్యలు తలెత్తుతున్నాయి.కంటి చూపు మందగించడం, చిన్న వయస్సులోనే స్థూలకాయం రావడం వంటి శారీరక రుగ్మతలకు లోనవుతున్నారు.

### ♦ యువత – డిజిటల్ బానిసత్వం:

దేశానికి వెన్నుముకగా నిలవాల్సిన యువత ఫోన్లలో రీల్స్, సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ యాప్‌లలో విలువైన సమయాన్ని వృధా చేసుకుంటోంది.వర్చువల్ ప్రపంచంలో పొందే తాత్కాలిక సంతోషాల కోసం యధార్థ జీవితాన్ని, లక్ష్యాలను పక్కన పెడుతున్నారు.సైబర్ నేరాలు,అసభ్యకర కంటెంట్, అశ్లీలత వైపు ఆకర్షితులై అనేకమంది యువకులు తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లలో డబ్బులు పోగొట్టుకుని, అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు నిత్యం చూస్తూనే ఉన్నాం.ఫోన్‌కు దూరంగా ఉంటే తీవ్రమైన ఆందోళన, కోపం, నిరాశకు గురయ్యే నోమోఫోబియా వంటి మానసిక రోగాల బారిన పడుతున్నారు.

### ♦ హద్దులు లేని వాడకం – కుటుంబ వ్యవస్థల విచ్ఛిన్నం:

ఇంట్లో ఉన్నా ఒకరితో ఒకరు మాట్లాడుకోకుండా, వృద్ధుల నుండి పిల్లల వరకు అందరూ ఫోన్లలోనే మునిగిపోతున్నారు. కుటుంబ ంలో ఉండాల్సిన ఆప్యాయతలు, అనురాగాలు డిజిటల్ పరదాల వెనుక కనుమరుగవుతున్నాయి. పెద్దవారు కూడా సమయాన్ని సద్వినియోగం చేసుకోకుండా సామాజిక మాధ్యమాల్లో గడుపుతూ పిల్లలకు తప్పుడు ఉదాహరణగా మారుతున్నారు.

### ♦ ప్రభుత్వం, సమాజ బాధ్యత:

ఈ ప్రమాదకర పరిస్థితిని అరికట్టడానికి కేవలం చట్టాలు మాత్రమే సరిపోవని,పాఠశాలలు,కళాశాలలు,గ్రామ స్థాయిలలో ప్రభుత్వం తక్షణమే అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని ప్రముఖులు డిమాండ్ చేస్తున్నారు.

### ♦ పాఠశాలల్లో మార్పు:

బడుల్లో స్మార్ట్‌ఫోన్ రహిత వాతావరణాన్ని ప్రోత్సహించాలి,సైబర్ విద్య, డిజిటల్ డిటాక్స్ పై ప్రత్యేక తరగతులు నిర్వహించాలి.


### ♦ ప్రభుత్వ అవగాహన సదస్సులు:

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తల్లిదండ్రులకు 'డిజిటల్ పేరెంటింగ్' పై ప్రభుత్వం సదస్సులు నిర్వహించి,పిల్లలకు ఫోన్లు ఇవ్వడం వల్ల జరిగే నష్టాలను వివరించాలి.

కఠినమైన నిబంధనలు: ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ యాప్‌లపై, ప్రతికూల కంటెంట్‌పై కఠినమైన ఆంక్షలు విధించాలి.

### ♦ క్రీడలకు ప్రాధాన్యం:

యువత, పిల్లలు ఫోన్లకు దూరం కావాలంటే మైదానాల్లో క్రీడలు, శారీరక శ్రమ, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించాలి.సాంకేతికతను మన అవసరాలకు వాడుకోవాలి తప్ప,సాంకేతికతకు మనం బానిసలు కాకూడదు. ప్రభుత్వం, విద్యాసంస్థలు, తల్లిదండ్రులు, సమాజం ఒక్కటై స్పందించకపోతే భవిష్యత్ తరాలు తీవ్రమైన మానసిక, శారీరక సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఉంది. కాబట్టి ఇప్పటికైనా సమాజం మేల్కొని డిజిటల్ బానిసత్వం నుండి సమాజాన్ని కాపాడుకోవాలని మేధావులు స్పష్టం చేస్తున్నారు.



ప్రజా జ్యోతి పత్రిక ఖమ్మం జిల్లా బ్యూరో
అంతోటి శ్రీనివాస్

# మిత్రుల కుటుంబాలకు కేవీ విద్యానికేతన్ పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం

**కారేపల్లి, ఆగస్టు 08, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోగల మాదారం కె.వి విద్యానికేతన్ పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు ఆపదలో ఉన్న తమ చిన్ననాటి స్నేహితుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఆ పాఠశాలలో 2004లో 10వ తరగతి చదివిన రమేష్ తల్లి లక్ష్మి అనారోగ్య కారణంగా ఇటీవల మృతి చెందింది. మృతురాలు లక్ష్మి సంస్కరణ సభ శనివారం మాదారం గ్రామంలో జరిగింది. దీంతో ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు ప్రముఖ వైద్యుడు బాదావత్ రవి, మాదారం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ అజ్మీర నరేష్ తో పాటు పూర్వ విద్యార్థులు లక్ష్మి సంస్మరణ సభకు హాజరై



నివాళులర్పించారు. మృతురాలి కుమారుడు తోటి మిత్రుడు రమేష్ కుటుంబానికి రూ.27వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. అదేవిధంగా కొన్ని నెలల క్రితం గుంపెల్లగూడెంలో అకాల మృతి చెందిన చిన్ననాటి స్నేహితుడు వీరన్న కూతురు పేరు మీద బ్యాంక్ లో రూ. 1,10, 000లు డిపాజిట్ చేశారు.అనంతరం తమ గురువు, కె.వి విద్యానికేతన్ పాఠశాల వ్యవస్థాపక కరస్పాండెంట్ కప్పె ర రంగారావును పూర్వ విద్యార్థులంతా కలిసి సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా రుమూల గ్రామీణ ప్రాంతమైన మా దారం కే.వి విద్యానికేతన్ లో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు స్వదేశీ,విదేశాల్లో స్థిరపడి వాణిజ్య, వ్యాపార,రాజకీయ రంగాలలో రాణిస్తున్నారని గుర్తుకు చేశారు. భవిష్యత్తులో కూడా తోటి మిత్రులకు ఆపద వస్తే ఆదుకుంటామని హామీ ఇచ్చా రు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బోడా రమేష్ నాయక్,అజ్మీర సురేష్ నాయక్,బట్టు వీరు, బాలు, లచ్చు,బానోత్ నాగేష్,దుంపటి గోవిం దు, పోతనబోయిన ఉమారావు, రాం బాబు,అజ్మీర రజిని తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన

• బొగ్గుల గోవర్ధన్ రెడ్డి



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని వెంకటాపురం మండల ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి గ్రామ సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగానికి ప్రాధాన్యతనిస్తూ ప్రాథమిక పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణం కోసం సుమారు 6 లక్షల నిధులను మంజూరు చేశారనివిద్యార్థుల భద్రత, పాఠశాల పరిశుభ్రత మరియు పాఠశాల అభివృద్ధికి ప్రహరీ గోడ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందనీ పాఠశాలలో విద్యా వాతావరణాన్ని మరింత మెరుగుపరిచేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు గ్రామస్తులు సమిష్టిగా కృషి చేయాలని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం మండల కెమిస్ట్ మరియు డ్రగ్గిస్ట్ అధ్యక్షులు కర్నాటి సుధాకర్ రెడ్డి రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు వెర్రు వెంకటేశ్వరరావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెల్లంకి నాగరాజు వార్డ్ మెంబర్స్ శీలం అప్పి రెడ్డి కుంపటి రమేష్ పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**నేలకొండపల్లి, ఆగస్టు 8 ప్రజాజ్యోతి :**పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాయగూడెం "సర్పంచ్ బోయిన వేణు సూచించారు. మండలం లోని రాయగూడెం లో శనివారం పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. తాగునీటి సరఫరా మోటార్ల మరమ్మత్తుల ను చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు అప్రమతంగా ఉండాలని సూచించారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు పంచాయతీ పాలకవర్గం నిరంతరం కృషి చేస్తుందన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో గ్రామాన్ని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా ప్రచారం ఛేయాలని సూచించారు. ప్రతీ ఇంటింటికి వెళ్లి పథకాల వివరాలను తెలియజేయాలని సూచించారు. గ్రామాన్ని ఉత్తమ పంచాయతీ గా 'తయారు చేసేందుకు పాలకవర్గం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు "తెలిపారు. గ్రామంలో రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధి కి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూకల వెంకటేశ్వర్లకు ఘన నివాళులు అర్పించిన నాయకులు

**కారేపల్లి, ఆగస్టు 08, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం గేటకారేపల్లి గ్రామానికి చెందిన నూకల వెంకటేశ్వర్లు (70) అనారోగ్యంతో మరణించినాడు. ఆయన దశదిన కార్యక్రమాలు శనివారం రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సింగరేణి మండలం మున్నూరుకాపు సంఘం కమిటీ ప్రధాన కార్యదర్శి ముత్యాల సురేష్,సహాయ కార్యదర్శి ఆవుల సతీష్,ఉపాధ్యక్షులు కొలిశెట్టి హుస్సేన్, కోశాధికారి వాకాటి సురేష్, గౌరవ సభ్యులు చంద్రగిరి నాగన్న, జిల్లా నాయకులు అడపా పుల్లారావు,శ్రీను, నరేందర్, తదితరులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలతో ఘన నివాళులర్పించారు.



## ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు కృతజ్ఞతలు



**కారేపల్లి, ఆగస్టు 08, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం వెంకట్యా తండా గ్రామ పంచాయతీ బల్లునగర్ తండాలో వి బి జి రాంజీ ఫండ్స్ నుంచి సీసీ రోడ్డుకు 20 లక్షలు నిధుల తో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ దాసు నాయక్ మంజూరు చేశారు. శనివారం ఇట్టి సిసి రోడ్డును సర్పంచ్ భానుతు బూలి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వెంకట్యా తండా సర్పంచ్ బానోత్ భూల్లి , మాజీ ఎంపీపీ బానోత్ దేవ్లా నాయక్ , ఉప సర్పంచ్ బానోత్ రమేష్ మాజీ సర్పంచ్ వాంకుడోత్ కృష్ణ వెంకట్రాం గణేష్ గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలిపారు.

## జైలు భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

• భూక్య శివ నాయక్

**కారేపల్లి ,ఆగస్టు 08 ,ప్రజా జ్యోతి:** కేంద్ర ప్రభుత్వం స్వదేశీ విదేశీ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా రైతు కార్మిక వర్గాలకు వ్యతిరేకంగా కొనసాగిస్తున్న విధానాల వల్ల దేశంలో పేదరికం దారుణంగా పెరుగుతున్నదని పి వై ఎల్ తెలంగాణ రాష్ట్ర నాయకులు భూక్య శివ నాయక్ శనివారం ఒక ప్రకటనలో అన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యుత్ సంవరణ 2025 చట్టాన్ని రద్దు చేయాలి ,విత్తన బిల్లుని రద్దు చేయాలని స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలనే డిమాండ్ చేస్తూ ఆగస్టు 10 తారీకున జైల్ బరో కార్యక్రమంలో క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో విజయవంతం చేయడానికి ప్రజలు, రైతులు, కార్మికులు, కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘ నాయకులు మంగన్న, మీసం శ్రీను, పి ఓ డబ్ల్యు రాష్ట్ర నాయకులు భాగ్యక్క, రాధా తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల అన్నదానానికి చేయూత




**మధిర ప్రజా జ్యోతి** పట్టణంలో బంజారా కాలనీలో త్వరలో ప్రారంభం కానున్న హర్షకేతన్ స్వచ్ఛంద సేవ ఫౌండేషన్ నిరుపేదలకు మరియు అనాధలకు నిత్య అన్నదాన కార్యక్రమానికి వైరా మండలం గరికపాడు నివాసి గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ గెజిటెడ్ ఆఫీసర్ తాళ్లూరి వెంకటేశ్వర్లు భోజనం పాత్రల నిమిత్తం 5000 రూపాయలను హర్షకేతన్ స్వచ్ఛంద సేవ సంస్థ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సురేష్ చమారు శనివారం మధిరలో కార్యాలయంలో అందజేసినారు ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ గా ప్రతి ఒక్కరూ ఈ సేవ కార్యక్రమాలకు మీ వంతు గా చేయూత నివ్వాలని కోరుతూ వెంకటేశ్వర్లు కు సురేష్ చమారుధన్యవాదాలుతెలియజేశారు.

## ఎస్ వి అకాడమీ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల సంబరాలు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో ఉన్న, ఎస్ వి అకాడమీ లో శనివారం బోనాల సంబరాలు ఘనంగా ఈ సందర్భంగా ఎస్వీ అకాడమీ డైరెక్టర్ మరియు ఫౌండర్ మిరియాల శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణలోని సాంప్రదాయాలను సంస్కృతులను ప్రతిబింబించే విధంగా తెలంగాణ వాసులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే సంబరాలలో బోనాలు అత్యంత ప్రాచుర్యం పొందిందని ఆనాటి సాంప్రదాయాలను సంస్కృతులను ఈనాటి విద్యార్థులకు తెలియజేయాలని తెలంగాణ యొక్క కీర్తి ప్రతిష్టలను పెంపొందించే విధంగా విద్యార్థులని తయారు చేస్తామని ఆయన అన్నారు ఈ సంబరాలలో కోలాటం, మరియు పోతురాజు వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు సంబరాల్లో భాగంగా అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తొండ సతీష్ కుమార్ గౌరవ సలహాదారులు గిరి మరియు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## సహాయం చేస్తానంటూ...

• సినీ పక్కీలో దివ్వాంగుడు నుంచి డబ్బులు చోరీ..!

**నేలకొండపల్లి, ఆగస్టు 8 ప్రజా జ్యోతి:**నేను దివ్యాంగులకు సహాయం చేసేందుకు తిరుగుతున్నాను...మీ దగ్గర ఉన్న డబ్బులు కంటే అధికంగా ఇస్తాను.. అంటూ సినిమా పక్కీలో దబ్బులు గుంజుకుని పరారైనా ఘటన మండలం లో చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్ష్మిమరో దివ్యాంగుడు కొరివి వీరయ్య తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రంలో దివ్వాంగుడు స్కూటీలో పెట్రోల్ బంక్ వద్ద ఫోన్ మాట్లాడుతుండుగా...ఓ పల్సర్ బైక్ పై గుర్తు తెలియని యువకుడు (మాస్క్ పెట్టుకుని) దగ్గరకు వచ్చి దివ్యాంగులకు సహాయం చేస్తానని చెప్పారు. అయితే మీ దగ్గర డబ్బులు ఎంత ఉన్నాయో వాటికి మించి అధనంగా సహాయం చేయటం నా అలవాటు అని మాయమాటలు "చెప్పటంతో దివ్వాంగుడు నమ్మాడు...తన జేబులో ఉన్న రూ.15 వేలు నగదు ను తీస్తుండుగా...తానే లెక్కిస్తానని చెప్పి బలవంతంగా గుంజుకుని అక్కడ నుంచి పారిపోయాడు. దీంతో బాధిత దివ్యాంగుడు. తో పాటు, చెన్నారం కు చెందిన మరో దివ్యాంగుడు వీరయ్య లు వారి వాహానాల పై వెంబడించారు. కానీ అప్పటికే బైక్ పై నుంచి పరారైయ్యాడు. దీంతో బాధిత దివ్వాంగుడు బోరున విలపించాడు. బైక్ పై నెంబర్ ప్లేట్ లేకుండా..మాస్క్ లు ధరించి తిరుగుతున్నాడని దివ్యాంగుడు' పేర్కొన్నారు. ఆ పరిసర ప్రాంతాలలో సీసీ పుటేజీ ఆధారంగా మోసగాడు ను పట్టుకోవాలని పలువురు దివ్యాంగులు కోరుతున్నారు. అదే విధంగా నెంబర్ ప్లేట్ వాహానాల ను సీజ్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## వివిధ రకాల పెన్షన్ల దరఖాస్తులతో పాటు వృద్ధాప్య పెన్షన్ల దరఖాస్తు కూడా తీసుకోవాలి

- బిఆర్ఎస్ జిల్లా నాయకులు బంకా మల్లయ్య డిమాండ్



**ముదిగొండ ఆగస్టు 08(ప్రజా జ్యోతి )** రాష్ట్ర ప్రభుత్వం వితంతువు మరియు ఫైలేరియా గీత కార్మికుల మరియు ఒంటరి మహిళల కొత్త దరఖాస్తులతోపాటు వృద్ధాప్య పెన్షన్ల దరఖాస్తులు కూడా తీసుకోవాలని బి ఆర్ ఎస్ నాయకులు బంకా మల్లయ్య డిమాండ్ చేశారు గతంలో దరఖాస్తు చేసుకున్న వాటిని పరిగణలో తీసుకోవాలన్నారు ప్రస్తుతం దరఖాస్తు పద్ధతిని మార్చినందున ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు గతంలో ఎంపీడీవో కార్యాలయంలో ఆన్లైన్లో పంపించినవి మరికొన్ని పెండింగ్లో ఆప్షన్స్ రాక దగ్గర కార్యాలయంలో ఉన్న దరఖాస్తులను అందులో అర్హత గల ప్రతి ఒక్కరిని పరిగణనలోకితీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఏండ్ల తరబడి వితంతువులకు ఒంటరి మహిళలకు పెన్షన్ రాకపో వడం అత్యంత దారుణం అన్నారు ప్రభుత్వం ఇచ్చిన జీవోలో నూతన వృద్ధాప్య పెన్షన్లుకు దరఖాస్తులు తీసుకోక పోవడాన్ని తీవ్రంగా ఖండించారు.

## విద్యారంగానికి పున్నా రెడ్డి చేసిన సేవలు అభినందనీయం

- జేఎన్టీయూ మాజీ వైస్ చాన్స్ లర్ డి నరసింహారెడ్డి





**మధిర ప్రజా జ్యోతి** మండల పరిధిలోని నిధానపురం గ్రామ వాసి మధిర మండలం జెడ్పిహెచ్ఎస్ ఇల్లూరు ప్రధానోపాధ్యాయులు గా పనిచేసి రిటైర్డ్ అయిన అమరవాది పున్నా రెడ్డి ఇటీవల అనారోగ్య కారణం తో మరణించడం తో వారి సంస్మరణ సభను శనివారం నిదాన పురం లో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్తం లో ఘనం గా నిర్వహించారు.పూర్వ విద్యార్థుల సంఘం బాధ్యులు యర్రం వెంకట పున్నా రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో పున్నా రెడ్డి బంధువు జేఎన్టీయూ మాజీ వైస్ ఛాన్స్లర్ దగ్గుల నరసింహా రెడ్డి రిటైర్డ్ ప్రిన్సిపాల్ కర్నాటి రాం మోహన్ రావు లు మాట్లాడుతూ పున్నారెడ్డి సాధారణ రైతు కుటుంబం లో జన్మించి కష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలను అవరోదించారనిమంచి గణిత ఉపాధ్యాయునిగా మధిర చుట్టు ప్రక్కల ప్రాంతం లో చెరగని ముద్ర వేసారని ఎంతో మంది పేద విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకువెళ్లడం లో ఎంతో కృషి చేసారని విద్యారంగానికి వారు చేసిన సేవలు అభినందనీయమనివారు పేర్కొన్నారు.కార్యక్రమం లో పాల్గొన్న మాజీ మధిర మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావ వేణు భరత్ విద్యా సంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ యర్రం రఘూరామి రెడ్డి, పిఆర్టియు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మా రెడ్డి, రిటైర్డ్ ఎంఈఓ సుంకు రామకోటి రెడ్డి,పెన్షనర్స్ సంఘం మండల అధ్యక్షులు రామ బ్రహ్మా చారి తదితరులు మాట్లాడుతూ విద్యారంగానికి, నిధాన పురం గ్రామానికి ఆయన చేసిన కృషిని అభినందిస్తూ ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని. వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బాధా కృష్ణారెడ్డి అమరవాది కోటిరెడ్డి పూర్వ విద్యార్థి సంఘం మాజీ బాధ్యులు అమరావతి శ్రీనివాసరెడ్డి బి గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆత్మగౌరవం, నైపుణ్యాల వేదిక "ఆదివారం మీకోసం" పునఃప్రారంభం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** మహిళల్లో దాగి ఉన్న ప్రతిభను,నైపుణ్యాన్ని సమాజానికి పరిచయం చేయడానికి ప్రత్యేక వేదిక సిద్ధమైంది.నలుగురిలో తమ ప్రత్యేకతను చాటుకునేందుకు మహిళలందరికీ ఒకే వేదికగా "ఆదివారం మీకోసం" నిలవనుంది.గడిచిన 10 సంవత్సరాలుగా ఈ కార్యక్రమం మహిళా వికాసానికి ఎంతో కృషి చేసింది.ఎంతోమంది మహిళలను ప్రోత్సహించి వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపిన చరిత్ర ఈ కార్యక్రమానికి ఉంది.కొన్ని అనివార్య కారణాల వల్ల మధ్యలో కొద్దికాలం పాటు ఈ కార్యక్రమం తాత్కాలికంగా ఆగడం జరిగింది.ప్రస్తుతం మళ్ళీ అదే ఉత్సాహంతో, కొత్త రూపంలో ఈ కార్యక్రమాన్ని పునఃప్రారంభిస్తున్నాము.నేటి డిజిటల్ యుగంలో చాలామంది మహిళలు నిరంతరం సెల్ ఫోన్లలోనే సమయాన్ని గడుపుతున్నారు.స్క్రీన్ టైమ్ పెరిగిపోవడం వల్ల వారిలోని శారీరక, మానసిక ఉత్సాహం తగ్గిపోతోంది.సెల్ ఫోన్ మోజులో పడి తమలోని సృజనాత్మకతను,స్వతంత్ర ఆలోచనలను మహిళలు మరచిపోతున్నారు.ఈ అలవాటు నుండి మహిళలను బయటకు తీసుకురావడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం.నిరంతరం ఇంటి పనులకే అంకితమైపోతున్న మహిళలకు ఇది ఒక మంచి ఉపశమనం.నాలుగు గోడల మధ్యే తమ సమయాన్ని ముగించే గృహిణులకు ఇది ఒక అద్భుతమైన అవకాశం.మహిళల్లో దాగి ఉన్న పాటలు పాడే నైపుణ్యాన్ని వెలికితీయడానికి పోటీలు నిర్వహించబడతాయి.మన సాంప్రదాయక,సృజనాత్మక ఆటల్లో మహిళల ప్రతిభను ప్రోత్సహించడం జరుగుతుంది.వివిధ రకాల హస్తకళలు,సాంస్కృతిక ప్రదర్శనలకు ఈ వేదిక ప్రాధాన్యం ఇస్తుంది.మహిళలు తమ మానసిక ఒత్తిడిని మరచిపోయి ఆహ్లాదకరంగా గడపడానికి ఇది దోహదపడుతుంది.తోటి మహిళలతో ఆలోచనలు పంచుకోవడం వల్ల సామాజిక, నాయకత్వ లక్షణాలు, వేదికపై మాట్లాడే ధైర్యం మహిళల్లో పెంపొందుతాయి.ప్రతి మహిళలో ఏదో ఒక ప్రత్యేక నైపుణ్యం ఖచ్చితంగా దాగి ఉంటుంది.ఆ నైపుణ్యాన్ని గుర్తించి, సత్కరించి, సరైన గుర్తింపు ఇవ్వడమే మా లక్ష్యం.ఇకనుండి ప్రతి ఆదివారం క్రమం తప్పకుండా ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది.ఈ ప్రత్యేక కార్యక్రమానికి "మంచి కంటి భవనం" శాశ్వత వేదికగా మారనుంది.ప్రతి వారం వేర్వేరు అంశాలు, సరికొత్త పోటీలతో ఈ కార్యక్రమాన్ని రూపొందించాము.అన్ని వయసుల మహిళలు ఈ వేదికపై ఉత్సాహంగా పాల్గొనవచ్చు.ఈ కార్యక్రమం పూర్తిగా మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంచే దిశగా సాగుతుంది.మహిళా సాధికారత సాధించడంలో ఇటువంటి వేదికలు ఎంతో కీలకమైనవి.ఈ విశేష కార్యక్రమానికి అనుమతి,బిందు,శ్రీదేవి,ప్రమీలవనిజ కుమారి పూర్తి బాధ్యత వహిస్తున్నారు.మహిళలందరినీ ఒకతాటి పైకి తీసుకురావడం జరుగుతోంది.నిర్వాహకులందరి సమష్టి కృషితో ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నాం.ఈ ఆదివారం నుండి ప్రారంభమయ్యే ఈ వేడుకలకు మహిళలందరికీ సాదర ఆహ్వానం.ఇంటికే పరిమితం కాకుండా బయటకు వచ్చి మీ ప్రతిభను లోకానికి చాటండి. సెల్ ఫోన్ల ప్రపంచం నుండి బయటకు వచ్చి ప్రత్యక్షంగా మిత్రులతో సమయం గడపండి.ఆటలు,పాటల ద్వారా మీలో దాగి ఉన్న చిన్ననాటి ఉత్సాహాన్ని మళ్ళీ వెలికితీయండి. మహిళల భాగస్వామ్యమే ఈ కార్యక్రమానికి అసలైన విజయం మరియు బలం.ప్రశాంతమైన వాతావరణంలో,ఆహ్లాదకరమైన సరికొత్త అనుభూతిని పొందండి.మీలోని సృజనాత్మకతకు పదును పెట్టే వేదికను సద్వినియోగం చేసుకోండి.కొత్త పరిచయాలు, సమాజంలో గుర్తింపు పొందేందుకు ఇదొక చక్కని అవకాశం.ప్రదర్శనల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలకు బహుమతులు అందజేయబడతాయి.ప్రతి ఒక్కరి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేలా ప్రత్యేక గుర్తింపు లభిస్తుంది.కుటుంబ సభ్యులు కూడా మహిళల ఉత్సాహాన్ని చూసి గర్వపడేలా కార్యక్రమాలు ఉంటాయి.మహిళల్లో కొత్త ఆశలు, ఆశయాలు నింపడమే "ఆదివారం మీకోసం" ధ్యేయం.సాంప్రదాయ బద్ధంగా,క్రమశిక్షణతో కూడిన వాతావరణంలో కార్యక్రమం సాగుతుంది. భవిష్యత్తులో మరిన్ని వినూత్న కార్యక్రమాలను మహిళల కోసం తీసుకువస్తాము.మన నగరంలోని,ప్రాంతంలోని మహిళలందరూ ఈ అవకాశాన్ని ఉ ప యోగించుకోవాలి. ఆ దివార ం సమయాన్ని మీ ఆనందం కోసం, మీ నైపుణ్యం కోసం కేటాయించండి. మంచి కంటి భవనంలో జరిగే ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో పాల్గొనండి.మహిళల ముఖాల్లో చిరునవ్వు, జీవితాల్లో ఆత్మవిశ్వాసం నింపడమే మా ఆశయం.రండి... అందరం కలిసి ఈ ఆదివారాన్ని మన ప్రియమైన రోజుగా మార్చుకుందాం.**వేదిక:** మంచి కంటి భవనం ప్రతి ఆదివారం సాయంత్రం ఐదు గంటల నుండి ప్రారంభమగును **నిర్వాహకులు:** అనుమతి,బిందు, శ్రీదేవి, ప్రమీల, వనజ కుమారి మరియు బృందం.

## గురుకుల విద్యాలయాల సమస్యలు పరిష్కరించాలి

- టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు డిమాండ్



**మధిర ప్రజా జ్యోతి** మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాలల టైం టేబుల్ ను మార్చాలని , గురుకుల విద్యాలయాల సమస్యలను పరిష్కరించాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం మధిర పరిసర గురుకుల పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఇబ్బందికరంగా ఉన్న అశాస్త్రీయ టైం టేబుల్ మార్చాలని డిమాండ్ చేశారు. గురుకుల ఉపాధ్యాయులకు 010 హెడ్ ద్వారా వేతనాలు చెల్లించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, ఉపాధ్యాయులకు నైట్ డ్యూటీలు మినహాయించి కేర్ టేకర్లను నియమించాలని, ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని, హాస్టళ్లకు రెగ్యులర్ వార్డెన్లను నియమించాలని, జూనియర్ లెక్చరర్స్ కు గెజిటెడ్ హోదా కల్పించాలని కోరారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు, అవసరమైన మెటీరియల్ కిట్ అందించాలని కోరారు. ఉపాధ్యాయులపై ఒత్తిడి తగ్గించి ప్రశాంత వాతావరణం లో పనిచేసే విధంగా, నాణ్యమైన విద్య బోధించే విధంగా, పాజిటివ్ ఫలితాలు రాబట్టే విధంగా అధికారులు కృషి చేయాలని కోరారు. టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి, యుటిఎఫ్ మైనార్టీ వింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి దామోదర్, సోషల్ వెల్ఫేర్ వింగ్ బాధ్యులు శాంసన్ లు మాట్లాడుతూ డిఏ బకాయిలను చెల్లించాలని, గురుకుల ఉపాధ్యాయులకు పారిటీ స్కేల్స్ ఇవ్వాలని, సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలని కోరారు. అనేక గురుకుల పాఠశాలలు అద్దె భవనాల్లో నడుస్తున్నందున సొంత భవనాలు నిర్మించాలని, అన్ని సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.మధిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బండారు నాగరాజు, ఈ వీరయ్యల ఆధ్వర్యంలో జరిగిన ఈ క్యాంపెయిన్ నకు సహకరించిన గురుకుల విద్యాలయాల ప్రిన్సిపల్స్ శ్రీమతి షమీమ్, శ్రీమతి సుష్మ, శ్రీమతి ముంతాజ్, శ్రీమతి శ్రావణి, శ్రీ రాజు లకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కాంపయిన్ లో మధిర మండల టీఎస్ యుటిఎఫ్ ట్రెజరర్ బి చెన్నయ్య, మండల కార్యదర్శులు షేక్ లాల్ అహ్మద్, కంచె పోగు ఆదాం, పఠాన్ బాజీ ఖాన్, సుదర్శనం వెంకటేశ్వర స్వామి, వేల్పుల సాంబయ్య, కళావతి, విజయహర్షిత,రజిత,లావణ్య, పద్మ, పావని రఫి, రవికుమార్, కృష్ణా రావు, మనోవర్ బి సురేష్, పవన్, బి రవి తదితరులు పాల్గొన్నారు.

